## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.30-01-2024 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 22-01-2024.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/426- ది.31-10-2023 మంగళవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/427- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/428- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో 22వ డివిజన్ నందు ఉన్న ధోబిఖానా DP స్టేషన్ నుండి వర్షపు మరియు సీవర్ లైన్ వాటర్ దగ్గరలో వున్న కృష్ణా నది లోనికి ప్రవహించుట వలన నది నీరు కలుషితం అవుతున్నది. దీనిని అరికట్టుటలో భాగంగా గౌరవ కమిషనర్ గారు పైన చెప్పబడిన నీటిని దగ్గరలోని 20వ డివిజన్ నందు ఉన్న కృష్ణలంక DP స్టేషన్ వరకు పంపు చేసి అక్కడ వున్న STP నందు శుభ్రపరచవలసినదిగా ఆదేశించినారు.

ఇందు నిమిత్తము గౌరవ కమిషనర్ గారి ఆదేశములను అనుసరించి పైప్ లైన్ ఏర్పాటుకు గాను అంచనాలను తయారు చేయగా రూ.98.62 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing pumping line from 22nd division Dhobi khana DP station to 20th division Krishnalanka DP station in Work division-III area. | 98.62 |
| Total | | 98.62 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.98.62 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయర్ గారు ది.15.11.2023న ముందస్తుగా ఆమోదించిన చర్యను ర్యాటిఫై చేయుట కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-119592/2023)

4/429- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 - 43వ డివిజన్ నందు గల లారీ స్టాండ్ నందు ఐరన్ యార్డ్ లో GI ప్రొఫైల్ షీట్ తో (36) షెడ్లు నియమించుటకు అంచనాలు రూ.1,55,70,000/-లతో జనరల్ ఫండ్స్ నుండి చేయుటకు కౌన్సిల్ వారి CR No.MC/2023-2024/279, Dt.31.07.2023 నందు ఆమోదము పొంది e-proucument టెండర్లు పిలవగా 2.675% less తో శ్రీ కొల్లి కోటి రెడ్డి, కాంట్రాక్టర్ వారు పొంది యున్నారు. వారికి వర్క్ ఆర్డర్ ఇవ్వడమైనది.

సదరు షెడ్లు నిర్మాణమును లారీ స్టాండ్ వారే స్వయముగా నిర్మించుకుంటామని ఆ షెడ్లకి బదులుగా వారికి కేటాయించిన స్థలము చుట్టూ ప్రహరీ గోడ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లారీ స్టాండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టుటకు సుమారు రూ.58,87,500/-లు అగును. సదరు మొత్తమును షెడ్లు నిర్మాణమునకు ఆమోదము పొందిన రూ.1,55,70,000/-ల నుండి ఖర్చు చేయుటకు మరియు సదరు ప్రహరీ గోడ నిర్మాణమును శ్రీ కొల్లి కోటి రెడ్డి వారితో లారీ స్టాండు కాంపౌండ్ వాల్ నిర్మించుటకు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి మేయరు గారు ముందుగా మంజూరు చేసిన చర్య ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది.

(Rc.E6-107692/2023)

5/430- Director, Animal Husbandry Department, Governement of Andhra Pradesh వారి లేఖ నెం. AHF02-COOR/45/2023-AW(W)-DAH, తేది.16-10-2023 నందు వారు నిర్వహించిన e-tender లో M/s.Navodaya Vet Society, Hyderabad వారు వీధి కుక్కలకు సంబంధించి ABC Operations మరియు Pre & Post Care సర్వీసులు అందించుటకు గాను Qualified Empanelled Agency గా నిర్ణయించబడి వారికి విజయవాడ, NTR జిల్లా కేటాయించినందున విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలకు ABC Operations మరియు Pre & Post Care సర్వీసులు చేయుటకు గాను అనుమతి మంజూరు చేయవలసినదిగా తెలిపినారు.

ఇందుపై తెలియచేయునది ఏమనగా Department of Animal Husbandry, Governement of Andhra Pradesh వారు వీధి కుక్కల నియంత్రణ లో భాగంగా ABC Operations మరియు Pre & Post Care సర్వీసులు - రాష్ట్రం మొత్తం అందించుటకు గాను Empanelled Agencies కొరకు E-Tenders పిలవగా, M/s.Navodaya Vet Society, Hyderabad వారు Successful Bidder గా తేలినందున వారికి Kurnool, Machilipatanm మరియు Vijayawada ఏరియాలు కేటాయించడం జరిగినది. సదరు టెండర్ నియమ నిబంధనల ప్రకారం సదరు Agency ను 3 సంవత్సరముల కాలం పాటు ABC Operations నిర్వహించుటకు అవకాశము కల్పించినారు. అలాగే మొదటి సంవత్సరపు పని తీరు దృష్ట్యా తదుపరి 2 సంవత్సరములకు ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరమునకు కొనసాగించుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా తెలియపరిచినారు. మరియు ప్రతి ఒక్క వీధి కుక్కకు ABC Operations మరియు Pre & Post Care సర్వీసులు అందించినందుకు గాను ఒక్కొక్క కుక్కకు అగు ఖర్చు రూ.1500/-లుగా నిర్ణయించినారు.

కావున M/s.Navodaya Vet Society, Hyderabad వారిని విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల నియంత్రణలో భాగంగా ABC Operations మరియు Pre & Post Care సర్వీసులు 3 సంవత్సరముల కాలము పాటు పైన తెలుపబడిన నిబంధనలకు లోబడి ఒక్కొక్క కుక్కకు అగు ఖర్చు రూ.1500/-లు చెల్లించు పద్ధతిపై వారిని నియమించుకొనుటకు గాను మరియు దానికి అగు ఖర్చు నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ 2023-24 Budget లో పద్దు - 230-80-21

ద్వారా చూపబడి, వీధి కుక్కల నియంత్రణ ఆపరేషన్ ల కొరకు కేటాయించబడిన రూ.1,25,00,000/-ల నుండి చెల్లించు నిమిత్తం కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F15-121907/2023)

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

6/431- గౌరవనీయులైన మాజీ కార్పొరేటర్ పాముల మాలకొండయ్య గారు మంచి పేరు కలిగి ప్రజా సేవ చేసి వున్నారు. ప్రస్తుతం పాముల మాలకొండయ్య గారి ఆర్థిక పరిస్థితి బాగోలేదు మరియు ఆరోగ్యపరంగా క్షీణించి హీనస్థితిలో వున్నారు. ఉండటానికి స్థిర నివాసం కూడా లేదు. కావున మానవతా దృక్పథంతో వీరికి సహాయంగా JnNURM పథకం క్రింద ఒక ఇంటిని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

7/432- 3వ డివిజన్ కి చెందిన గుణదల, ఊర్ధ్వనగర్, మైత్రి నగర్ ప్రాంతాలలో patch work చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

8/433- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో 24వ డివిజన్ RCM చర్చి రోడ్డులో KVB అపార్ట్మెంట్స్ కార్నర్ లో స్థలము ఖాళీగా ఉన్నది. అది నిరూపయోగంగా ఉన్నది. డివిజన్ ప్రజల కోరిక మేరకు 36వ సచివాలయం 7వ డివిజన్ లో మరియు 92వ సచివాలయం నలంద డిగ్రీ కాలేజీ పైన ఉండటంతో ప్రజలు ఎన్నో సమస్యలకు గురి అవుతున్నారు. పెద్దవారు మరియు వయో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. కావున డివిజన్ ప్రజల కోరిక మేరకు ఆ ఖాళీ స్థలములో బిల్డింగ్ కట్టి 36 మరియు 92 సచివాలయములు కేటాయించవలసినదిగా కోరుతూ ప్రజల సమస్యను పరిష్కరిస్తారని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

9/434- NTR సర్కిల్ నుంచి పాత చెక్ పోస్ట్ సెంటర్ వరకు ఉన్న బందరు రోడ్డును 100 అడుగుల రోడ్డుగా విస్తరించుటకు పనులు గతంలో ప్రారంభించి మధ్యలో ఆపివేయటం జరిగినది. కావున ఆగిపోయిన పనులను ప్రారంభించి 100 అడుగుల వరకు వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

10/435- TIDCO ఇళ్ళు నిమిత్తం అమౌంట్ పే చేయటం జరిగినది. TIDCO Houses రానివారికి కట్టిన అమౌంట్ ను కొంత మందికి return చేయటం జరిగినది. ఇంకా సగం మందికి అమౌంట్ ఇవ్వలేదు. కాబట్టి ఇళ్ళు రాని వారికి వారు పే చేసిన అమౌంట్ ను return చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

11/436- నగరంలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య కొరతగా ఉండటం వల్ల చాలా ఇబ్బంది కలుగుతుంది కావున డివిజన్ కు 5 గురు చొప్పున యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

12/437- 49వ డివిజన్ పరిధిలో ఉన్న గర్భిణి స్త్రీలు షుగర్ వ్యాధిగ్రస్తులు, వివిధ రోగాలతో బాధపడుతున్న ప్రజలు 48వ డివిజన్ లో గల కొండమీద ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున నా డివిజన్ లో ఉన్న సచివాలయం లో చాలామంచి వసతి ఉన్నందువలన వీటిలోకి మార్చగలరని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

13/438- విజయవాడ నగరములో కాల్వలో చెత్త వేయకుండా మంచి నిర్ణయం తీసుకుని వంతెనలు సుందరీకరించి అక్కడ mike announcement ఒక వ్యక్తిని కాపలా కూడా పెడుతున్నారు. చాలా సంతోషం. అదేవిధముగా వీధి కుక్కల సమస్యపై దృష్టి సారించి మాకు ప్రజల నుండి ఎక్కువ సమస్య వస్తున్నది కావున ప్రజలకు అర్ధమయ్యే విధంగా వారికి మీరు mike ద్వారా కానీ ఇతర మాధ్యమాల ద్వారా కానీ వాటిని నివారించలేకపోవడంలో లోపము ప్రజలకు తెలియజేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

14/439- విజయవాడ నగరములో మరియు మా డివిజన్ లో ఆవులు ఎక్కువగా సంచరించడం వలన డివిజన్ లో చెత్త కుండీల వద్ద చేరి ఆగము చేయటం, అదేవిధముగా వాహన చోదకులకు అడ్డువచ్చి accidents జరుగుచున్నవి. కావున ఆవులను రోడ్ల మీద తిరగకుండా వాటిని గోసాలకు పంపించే విధముగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడవలెనని ప్రతిపాదించుచున్నాను.

15/440- BSRK మునిసిపల్ హై స్కూల్ లో 30 క్లాస్ రూమ్స్ ఉన్నాయి. పార్ట్ టైమ్ స్వీపర్ గా ఒక్కరే పని చేస్తున్నారు. వారికి రూ.4,000/-లు మాత్రమే ఇస్తున్నారు. పని భారము ఎక్కువగా ఉన్నందున మరొక స్వీపర్ ని అప్పాయింట్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

16/441- నాడు, నేడు పనులు మునిసిపల్ కార్పోరేషన్ స్కూల్స్ లో ఫండ్స్ లేక సగములో ఆగిపోయి ఉన్నాయి. మేయరు గారు, కమీషనర్ గారు చొరవ తీసుకుని స్కూల్స్ కి త్వరగా ఫండ్స్ రిలీజ్ అయ్యే విధముగా క్లాస్ రూమ్స్ పనులు పూర్తి అయ్యే విధముగా ప్రతిపాదించుచున్నాను.

17/442- 8వ డివిజన్ లో దోమలు ఎక్కువ అవుట వలన ప్రజల నుండి ఇబ్బందితో ఎక్కువ కంప్లైంట్లు వస్తున్నాయి. కాబట్టి సైడ్ డ్రైన్స్ లో దోమల నివారణ చర్యలో భాగంగా దోమల మందు ఎక్కువగా కొట్టించవలసినదిగా, అదేవిధముగా ఫాగింగ్ ఎక్కువ చేసే విధముగా చేసి దోమల నివారణకు తోడ్పడవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

18/443- 61వ డివిజన్ లో గ్రంధాయలం లేదు. కావున సదరు ప్రాంతములో పరిశీలించి ప్రజలకు అనువైన స్థలంలో గ్రంధాలయమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

19/444- 30వ డివిజన్ మరియు పరిసర డివిజన్ ల యందు బుడమేరు కాలువ మరియు రైల్వే ట్రాక్స్ ఉండుట వలన కాలువలో నీరు నిల్వ ఉండుట వలన విపరీతమైన దోమల వలన స్థానిక ప్రజలు రోగాల బారిన పడుచున్నారు. కావున దోమల నిర్మూలనకు తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

20/445- విజయవాడ నగరంలో ప్రతి డివిజన్ లో దోమల సమస్యను ప్రజలు విపరీతముగా ఎదుర్కొనుచున్నారు. కావున దోమల నివారణకు వెంటనే నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

21/446- విజయవాడ నగరంలో వీధి కుక్కలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేయుచున్నది. వీధి కుక్కల నివారణకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సందర్భముగా ఏర్పాటు చేయబడిన అడ్ హాక్ కమిటీ సమావేశాలు జరగకపోవడం సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంలో వైఫల్యం ఏర్పడినది.

కావున నగరంలో వీధి కుక్కల బారి నుండి నగర ప్రజలను రక్షించుటకు వెంటనే నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/447- విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన దసరా ఉత్సవాలు మరియు భవానీ దీక్షలు విరమణ ఉత్సవాలు సందర్భముగా ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులు & వాటర్ సప్లయి కార్మికులను నగరపాలక సంస్థ ద్వారా వినియోగించుట జరుగుచున్నది. ఈ ఉత్సవాల సందర్భముగా నగరపాలక సంస్థకు జరుగు అదనపు ప్రత్యేక ఖర్చుల మొత్తం శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి దేవస్థానం వారి నిధుల నుండి నగరపాలక సంస్థకు జమ అగునట్లుగా నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

23/448- విజయవాడ నగరంలో నివాస గృహాలు లేని పేద లబ్దిదారులకు నివాస గృహాలు కేటాయించుటకు AP TIDCO + VMC సంయుక్తంగా నిర్మించిన నివాస గృహాలు మరియు JnNURM పథకం ద్వారా నిర్మాణాలు ప్రారంభించి నిర్మించిన నివాస గృహాలు అన్నియు నగరంలో గుర్తించబడిన ఇల్లు లేని పేద లబ్దిదారులకు వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

24/449- నగరపాలక సంస్థ వాటర్ సప్లయి & డ్రైనేజీ విభాగాలలో ఉద్యోగ సిబ్బంది కొరత లేకుండా నగర అవసరానికి సరిపడు విధంగా కార్మికులను నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

25/450- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న వివిధ తాత్కాలిక కార్మికులనందరినీ ఆప్కాస్ (APCOS) నందు నమోదు చేయవలసినదిగాను మరియు ప్రతి నెలా వారి వేతనాల నుండి రికవరీ చేయుచున్న ప్రావిడెంట్ ఫండ్స్, EPF డబ్బులు ఆ ఖాతాకు సక్రమంగా జమ అగునట్లు నిర్దిష్టమైన చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పుప్పాల నర్సకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/451- విజయవాడ నగరపాలక సంస్థ తరపున యువజనోత్సవములు ఘనముగా జరుపుటకు ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ స్పెషల్ కమిటీ ఛైర్మన్ గా ఒక ప్రతిపాదన చేయుచున్నాను.

దీనిని దృష్టినందుంచుకుని బడ్జెట్ కేటాయింపు చేయవలసినదిగా కోరుచున్నాను.

27/452- 21వ డివిజన్ లో కృష్ణవేణి అపార్టుమెంటు వీధిలో UGD పనులు పూర్తి చేసి కొత్తగా రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

28/453- 21వ డివిజన్ లో UGD పనులు పూర్తి చేసిన లాల్ బహుదూర్ వీధి, బీచ్ రోడ్డు, కల్పనా ప్రింటర్స్ రోడ్డు, రజక వీధి, పీతా బసవయ్య వీధి మొదలగు వీధుల రోడ్డులలో పూర్తిగా పాడైపోయిన రోడ్లను వెంటనే నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

29/454- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన పనులు కొన్ని అసంపూర్తి నిర్మాణాలుగా ఉన్నవి. నాడు-నేడు ప్రభుత్వ పథకమునకు అవసరమైన బకాయి నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరగా రాబట్టి అసంపూర్తి నిర్మాణాలు అన్నీ వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

30/455- విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాల లందు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన వంట గదుల నిర్మాణాలకు అవసరమైన నిధులు కేటాయించి వంట గదులు నిర్మించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

31/456- 22వ డివిజన్ లోని అంబేద్కర్ పార్కు లో గల కర్మల భవనంలో ముందు భాగంలో షెడ్డు ఏర్పాటు చేయగలరు. కర్మల భవనం సరిపోక ముందు భాగం వాడుకోవటం జరుగుతున్నది. కావున కర్మల భవనం లోని ముందు భాగం రేకుల షెడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/457- 22వ డివిజన్ లోని స్వర్గపురి లో వాటర్ ట్యాంక్ పాడైపోయినది. మరియు కట్టెల విభాగం 2 కొత్త టాయిలెట్ లు అవసరం బాగా ఉన్నది. ఫ్లాట్ ఫారం కూడా బాగా పాడైపోయినది. దాని పై రేకుల షెడ్డు పూర్తిగా దెబ్బతిని వున్నది. ఆఖరి మజిలీకి చిన్న షెడ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

## <u>ప్రత్యేక కమిటీల నుండి వచ్చిన ప్రతిపాదనలు</u>

*<u>రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నుండి వచ్చిన ప్రతిపాదనలు:</u>*

**<u>శ్రీ వల్లూరి N.D.S సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.2, తేది.20-01-2024 నందు UGD పనులు పూర్తి అయిన తదుపరి రోడ్డు వేయుట జరుగుతుందని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:</u>**

33/458- 33వ డివిజన్ లోని ముదిగొండ వారి వీధి G.S.రాజు రోడ్డు నుంచి AKTP MCH స్కూల్ దగ్గర దాకా రోడ్డు చాలా పాడైపోయినది. కావున ముదిగొండ వారి వీధికి G.S.రాజు రోడ్డు నుండి AKTP MCH స్కూల్ వరకు క్రొత్త C.C రోడ్డు వెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.3, తేది.20-01-2024 నందు UGD పనులు పూర్తి అయిన తదుపరి రోడ్డు వేయుట జరుగుతుందని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:</u>**

34/459- 33వ డివిజన్ లోని వ్యాకరణం వారి వీధి రోడ్డు చాలా సంవత్సరాల క్రితం వేశారు. ఇళ్ళ నిర్మాణాలు పెరగటం వలన రోడ్డు పాడైపోయినది. చాలాచోట్ల ఎత్తు పల్లాలుగా ఉండటం వలన నీరు నిలబడి చాలా అసౌకర్యముగా ఉండి దోమలు నిల్వ ఉంటున్నాయి. కావున వ్యాకరణం వారి వీధి G.S.రాజు రోడ్డు నుంచి AKTP MCH స్కూల్ వరకు క్రొత్త C.C రోడ్డు వెయ్యటానికి ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.13, తేది.20-01-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

35/460- 49వ డివిజన్ పరిధిలోని పిళ్ళా కనకయ్య వీధి, నన్నె సాహెబ్ వీధులలో రోడ్డు బాగా కుంగి పోయి ఉన్నది. వాటి స్థానములలో క్రొత్త రోడ్లు వేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.14, తేది.20-01-2024 నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

36/461- 49వ డివిజన్ లో పెనుమాక దేవదాసు వీధి సైడ్ డ్రైన్స్ క్రొత్తవి వేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.15, తేది.20-01-2024 నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

37/462- 49వ డివిజన్ పరిధిలో గల జోడుబొమ్మల రోడ్డును ఎత్తు పెంచి, క్రొత్త రోడ్డు వేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.16, తేది.20-01-2024 నందు** గ్రావెల్ రోడ్డు వేయుటకు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:

38/463- న్యూ రాజరాజేశ్వరీ పేట రైల్వే గేటు సమీపంలో మెయిన్ రోడ్డు నుండి ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళే రోడ్డుకి గ్రావెల్ రోడ్డు మరియు ఎడమ ప్రక్క మొదటి రోడ్డుకి గ్రావెల్ రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.17, తేది.20-01-2024 నందు B.T రోడ్డు వేయుటకు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

39/464- న్యూ రాజరాజేశ్వరీ పేట లో 236 సచివాలయం పరిధిలో సచివాలయం ఎదురుగా ఉండే రోడ్డు బాగా గుంటలు పడి పాడైపోయినది. కావున BT రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.20, తేది.20-01-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

40/465- 43వ డివిజన్ ఏకలవ్యనగర్ కు సంబంధించి వాటర్ లైన్ మరియు UGD వర్క్ కోసం ఉన్న రోడ్లను పగులగొట్టడం జరిగింది. ఏకలవ్యనగర్ కు సంబంధించిన 5 రోడ్లు క్రొత్తవి ఏర్పాటు చేయగలరు. 5 CC రోడ్లను వేయగలరని కోరుచున్నాను.

**శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ, 39వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.21, తేది.20-01-2024 నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

41/466- 39వ డివిజన్ లోని భర్తవరపు వీధి లోని రోడ్డు లెవల్ బాగా తక్కువగా ఉండుట వలన వర్షపు నీరు నిలచిపోవుట వలన స్థానిక ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున CC రోడ్డును నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాస్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.24, తేది.20-01-**2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:

42/467- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల ప్రెసిడెంట్ వీధి శాంతి వీధికి అనుసంధానముగా ఉన్న డ్రైనేజీ పై ఉన్న కల్వర్ట్ చాలా క్రిందకు ఉండటం వలన డ్రైనేజీ నీళ్ళు వెళ్ళక, నీళ్ళు పైకి వస్తున్నాయి. కావున నూతనంగా కల్వర్ట్ పైకి లేపి నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాస్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాలు నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.25, తేది.20-01-**2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:

43/468- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల రంగూన్ సాహెబ్ వీధి చివర కరకట్ట పైన నివాసం ఉంటున్న ప్రజలకు డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున సైడ్ డ్రైన్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

*క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నుండి వచ్చిన ప్రతిపాదనలు:*

**శ్రీమతి అత్తులూరి ఆదిలక్ష్మి, 48వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.2, తేది.20-01-2024 నందు సదరు వీధికి ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు ఆమోదించబడని యెడల ప్రస్తుత ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

44/469- 48వ డివిజన్ లోని బ్రహ్మం గారి మఠం మెట్ల మార్గం లోని మొదటి కుడిపైపు వీధికి డోర్ నెం. 4-2/4-19/4, 4-2/4-19/2 నుంచి 4-3/1-6/1, 4-2/4-42 వరకు సామాజిక కార్యకర్త, పేదవర్గాల వారందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అకస్మాత్తుగా మరణించిన

కీ.శే.శ్రీ వెండిముద్దల శ్రీనివాసరావు గారి పేరును స్థానిక ప్రజల కోరిక మేరకు "వెండిముద్దల శ్రీనివాసరావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.5, తేది.20-01-2024 నందు సదరు వీధికి ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు సదరు వీధికి ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు ఆమోదించబడని యెడల ప్రస్తుత ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

45/470- 24వ డివిజన్ కస్తూరిబాయి పేట గాంధీ బొమ్మల సెంటర్ (స్వీట్ మ్యాజిక్) పక్క రోడ్డు RCM చర్చి రోడ్డు. ఈ వీధికి "RCM చర్చి రోడ్డు" అనే పేరు పెట్టాలని స్థానిక ప్రజలు, సంఘ పెద్దలు, విశ్వాసులు, భక్తులు కోరుచున్నారు. కావున తమరు మా ప్రాంత ప్రజల యందు దయ ఉంచి మా వీధికి "RCM చర్చిరోడ్డు" గా నామకరణం చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.6, తేది.20-01-2024 నందు సదరు ఏరియాకి ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు ఆమోదించబడని యెడల ప్రస్తుత ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

46/471- గుణదల ప్రాంతం లోని కార్మెల్ ఆశ్రమం ఎదురుగా ఉన్నటువంటి రోడ్డు ఏరియాకి "కీ.శే.శ్రీ భీమిశెట్టి కోటయ్య గారి కాలనీ" గా పేరు పెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.7, తేది.20-01-2024 నందు సదరు విగ్రహాలు వారి సొంత నిధులతో, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయము కలిగించని ప్రదేశములో ఏర్పాటు చేసుకొనుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

47/472- 19వ డివిజన్ లో ABJ కాలనీ లో స్థానికుల కోరిక మేరకు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మరియు బాబు జగజ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.8, తేది.20-01-2024 నందు సదరు వీధికి ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు ఆమోదించబడని యెడల ప్రస్తుత ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

48/473- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ 59వ డివిజన్ నందు బ్లాక్ నెం.38 నందు డోర్ నెం. 42-38-21 వీధికి "బలుసుపాటి రమేష్ బాబు వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను. వీరు గతంలో స్థానిక పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేసి గత 4 సం.ల క్రితం చనిపోయారు. కావున వారు చేసిన సేవా కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకుని ఈ మనవి అంగీకరించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.9, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

49/474- 3వ డివిజన్ కరెన్సీ నగర్ లోని "స్వామి వివేకానంద పార్కు" నందు "Open Gym" ఏర్పాటు చెయ్యగలందులకు స్థానికులు మరియు కమిటీ సభ్యులందరూ కోరియున్నారు. కాపీ జతపరుచుచున్నాను. మహిళలు మరియు యువతీ యువకుల కొరకు సదరు ప్రాంతంలో "Open Gym" చాలా అవసరం. కనుక వెంటనే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించగలందులకు ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటీ వారి అనుమతి కొరకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.10, తేది.20-01-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

50/475- 41వ డివిజన్ లోని డోర్ నెం.75-5-1 నుండి 75-5-62 వరకు గల మధ్యన వున్న రోడ్డు ను "ప్రెసిడెంట్ గారి వీధి" అని పిలుచుచున్నారు.

స్థానిక ప్రజల కోరిక మేరకు ప్రెసిడెంట్ గారి పూర్తి పేరును "ఇస్మాయిల్ సాహెబ్ ప్రెసిడెంట్ వీధి" గా మార్పు చేయవలసినదిగా కోరుచున్నాను. కావున సదరు వీధికి "ఇస్మాయిల్ సాహెబ్ ప్రెసిడెంట్ వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.11, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:</u>

51/476- 3వ డివిజన్ కరెన్సీ నగర్ లోని స్థలంలో 14వ సచివాలయం క్రింద అక్కడ ఉన్న కమ్యూనిటీ హాలు తీసుకుని కార్యక్రమములు నిర్వహించుచున్నాము. సదరు ఏరియాలో కమ్యూనిటీ హాలులో VMC వారు 14వ సచివాలయం నిర్వహించగా ఇంకా చాలా స్థలం మిగిలివున్నది.

సదరు ఖాళీ స్థలమును అభివృద్ధి చేసి పిల్లల కొరకు ఆట పరికరాలను మరియు "ఓపెన్ జిమ్" గా ఏర్పాటు చెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.12, తేది.20-01-2024** నందు సదరు వీధికి ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు ఆమోదించబడని యెడల ప్రస్తుత ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:</u>

52/477- డివిజన్ పరిధిలో గల మెయిన్ సెంటర్ కండ్రిక నందు దివంగత మహానేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం కలదు. కావున పేద ప్రజల మదిలో కొలువై వున్న ఆ మాహానేత గుర్తుగా అక్కడి స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు వై.ఎస్.ఆర్ విగ్రహానికి కుడివైపు వీధికి డోర్ నెం.337 నుంచి 252 వరకు "డా. వై.ఎస్.ఆర్.వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.13, తేది.20-01-2024** నందు **సదరు ఏరియాకు ఎటువంటి పేరు గతంలో కౌన్సిల్ నందు ఆమోదించబడని యెడల ప్రస్తుత ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**</u>

53/478- డివిజన్ పరిధిలో గల విఘ్నేష్ టవర్స్ మరియు మణికంఠ నగర్ గా పిలువబడే అక్కడి స్థానిక నివాసితుల విజ్ఞప్తి మేరకు సాంకేతికపరంగా కమ్యూనికేషన్ కొరకు మరియు విద్యార్థులు, ఎంప్లాయీస్

అడ్రస్ కొరకు అధికారికంగా నగరపాలక సంస్థ ద్వారా ఆ కాలనీ కి "శ్రీ మణికంఠ నగర్" గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.14, తేది.20-01-2024** నందు **ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

54/479- 21వ డివిజన్ లోని APSR MCH స్కూల్ స్థలం ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో "Gym" ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.15, తేది.20-01-2024** నందు **ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

55/480- ప్రగతి నగర్ లో వీధులకు వీధి పేర్లతో బోర్డు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నుండి వచ్చిన ప్రతిపాదనలు:*

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను** మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు **ప్రవేశపెట్టగా తీర్మానము నెం.2, తేది.20-01-2024** నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

56/481- J.D నగర్ లో ఉన్న రెండు మంచినీటి Tank లలో కృష్ణా నది నీరు కాకుండా బోర్ వాటర్ పంప్ చేసి స్థానికులకు మంచినీరు అందిస్తున్నారు. అలా కాకుండా ప్యూరిఫై చేసినటువంటి కృష్ణా వాటర్ నే పంపిణీ చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను** మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు **ప్రవేశపెట్టగా తీర్మానము నెం.3, తేది.20-01-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

57/482- 13వ డివిజన్ తోట వారి వీధి, లక్ష్మీ హాస్పటల్ రోడ్డు, కోనేరు వారి వీధి, పాలకేంద్రం బజారు, కృష్ణనగర్ లలో UGD లైన్లు వేసి 30 సం.లు అయినందువల్ల లైన్లు సామర్థ్యం చాలక ప్రతినిత్యం పొంగి రోడ్ల మీదకు వస్తున్నాయి. కావున దయచేసి అమృత పథకం క్రింద ఈ లైన్ల స్థానంలో కొత్త లైన్లను వేయవలసినదిగా కోరుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.5, తేది.20-01-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

58/483- 3వ డివిజన్ కి చెందిన గుణదల కొండ ప్రాంతాలలోని స్థానికులు త్రాగునీటి సమస్య ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు. కావున ఈ ప్రాంతాలలో లైన్లు మార్పిడి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.6, తేది.20-01-2024 నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:**

59/484- 33వ డివిజన్ లోని ముదిగొండ వారి వీధి G.S.రాజు రోడ్డు నుండి AKTP MCH స్కూల్ వరకు పూర్తిగా UGD లైను పాడైపోయినది. UGD లైన్ లీక్ వలన మురుగునీరు చుట్టుప్రక్కల ప్రజల ఇళ్ళలోకి వెళ్ళి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున G.S.రాజు రోడ్డు నుండి ముదిగొండ వారి వీధి, నాగేశ్వరరావు పంతులు వీధిని దాటి AKTP MCH స్కూల్ దగ్గర నుండి లైబ్రరీ వీధి గుండా ఆంధ్రరత్న పార్కు దగ్గర నుండి డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ కు కలపడానికి క్రొత్త UGD లైన్ వెయ్యటానికి ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.7, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

60/485- 33వ డివిజన్ లోని వ్యాకరణం వారి వీధిలో 30 సంవత్సరాల క్రింద UGD లైన్ వేయటం జరిగింది. ఇప్పుడు UGD లైన్స్ దెబ్బతిని లీకులు వస్తున్నాయి. ప్రజలందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. మ్యాన్ హోల్ మూతలు మరియు మ్యాన్ హోల్స్ పాడైపోయి ఉన్నాయి. కావున UGD లైన్ కొత్తది వేసి మ్యాన్ హోల్స్ సరిచేసి మూతలు క్రొత్తవి పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.8, తేది.20-01-2024** నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

61/486- 23వ డివిజన్ సూర్యారావుపేట లోని "డాక్టర్ N.సుబ్బారావు వీధి" నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గత రెండు నెలల నుండి పొంగుతూ ఉన్నది. దీనివలన స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఈ రోడ్డుకి కాళేశ్వరరావు రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ "సెకండ్" లైన్ వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.10, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

62/487- డివిజన్ పరిధి లోని కార్మిక నగర్ మదర్ థెరిస్సా 2వ రోడ్డుకి UGD సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.11, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

63/488- డివిజన్ పరిధి లోని ఏలూరు రోడ్డు Appollo pharmacy ప్రక్క సందుకి UGD సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.12, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

64/489- డివిజన్ పరిధి లోని జమిందారు వీధిలో చివర old Prathibha Niketan Road ప్రక్కన గల 2 రోడ్లకు UGD సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.13, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

65/490- 43వ డివిజన్ ప్రజాశక్తినగర్ లో వాటర్ లైను, UGD మరియు రోడ్లు ఏర్పాటు చేయగలరు. ఆ కాలనీ వాసులు దూరం నుండి water connection తీసుకుంటున్నారు.

ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్డు నుండి వాటర్ లైన్ తీసుకోవటం వలన Heavy Vehicles రావటం వలన వాటర్ లైన్స్ కట్ అవుతున్నాయి. అందువలన water line ఏర్పాటు చేయగలరు.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.14, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

66/491- 6వ డివిజన్ లో బ్రహ్మానందరెడ్డి నగర్ లో ఉన్న 7 లైన్లు మరియు మారుతీనగర్ లోని పెద్ద రామాలయం ప్రక్కన గల 2 లైన్ల నందు నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.15, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

67/492- మారుతీనగర్ కొండ ప్రాంతము మరియు బందుల దొడ్డి మొఘల్రాజపురం కొండ ప్రాంతములో నూతనంగా వాటర్ పైపు లైన్ వేయడం జరిగింది. వాటి స్థానంలో ఉన్న పాత పైపులు ఇప్పటివరకు తీయడం జరగలేదు. అవి తుప్పు పట్టి వాటర్ లీక్ అవుతున్నాయి. ఆ పైపులు వేసి సంవత్సర కాలం అవుతున్నది. వాటిని తక్షణమే తీసి క్రొత్త పైపులకు కనెక్షన్ ఇవ్వవలసినదిగా కోరడమైనది.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.16, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

68/493- 49వ డివిజన్ లో గల వీరయ్య వీధిలో కొండ ప్రాంతం మధ్యలో బోర్ వేయగలరని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.17, తేది.20-01-2024** నందు అత్యవసరమైన ప్రాంతాలలోని పనులను VMC జనరల్ ఫండ్ నిధులతో చేపట్టవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

69/494- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పథకం కొరకు ప్రణాళికలో రూపొందించిన సైడ్ డ్రైన్లు మరియు అవుట్ ఫాల్ డ్రైన్ల నిర్మాణం సగ భాగం పూర్తి చేయబడలేదు. దీనివలన ప్రతి డివిజన్ లో డ్రైనేజీ సరఫరా సమస్యల పరిష్కారం కొరకు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం ప్రణాళికలో రూపొందించి ఆగిపోయిన సైడ్ డ్రైన్లు మరియు అవుట్ ఫాల్ డ్రైన్ల నిర్మాణం పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.18, తేది.20-01-2024** నందు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

70/495- విజయవాడ నగరంలో మంచినీటి సరఫరా పైపు లైన్ల నుండి వాటర్ వృధా అగు పైపు లైన్ల లీకేజీలు నివారించుటకు తగు చర్యలు చేపట్టుటకు ప్రతి డివిజన్ యందు సమగ్ర సర్వే నిర్వహించి లీకేజీలు గుర్తించి వాటర్ సరఫరాలో జరుగుచున్న ఇబ్బందుల నివారణకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.19, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

71/496- రాబోవు వేసవి కాలం విజయవాడ నగరంలో ప్రతి డివిజన్ నందు నీటి సరఫరాలో ఇబ్బందులు జరగకుండా ప్రతి డివిజన్ లో ఉన్న వాటర్ రిజర్వాయర్లు పూర్తిగా నిండునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.20, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

72/497- రాబోవు వేసవి కాలం మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంటున్న నగరు శివారు ప్రాంతాలలో మంచినీటి సప్లయి జరగనటువంటి ప్రాంతాలలో బోరింగ్ పంపులు ఏర్పాటు మరియు రిపేర్లు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.21, తేది.20-01-2024** నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది:

73/498- డివిజన్ పరిధిలోని కుమ్మరి బజార్ నెహ్రూ గారి విగ్రహం సందు, వేణుగోపాల స్వామి గుడి సందులలో గల రోడ్లకు UGD పునఃనిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నుండి వచ్చిన ప్రతిపాదనలు:*

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.2, తేది.20-01-2024** నందు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:

74/499- 13వ డివిజన్ లో ఎలక్ట్రిసిటీ కాలనీ, న్యూ ఆర్.టి.సి కాలనీలలో కొన్నిచోట్ల ఎలక్ట్రికల్ పోల్స్ కు స్ట్రీట్ లైట్ వైరు లేకపోవటం వల్ల స్థానికులే తాత్కాలిక ఏర్పాట్లు చేసుకున్నారు. కావున ఆ బజారులలో స్ట్రీట్ లైట్ వైర్లను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.3, తేది.20-01-2024** నందు **ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

75/500- డివిజన్ పరిధి లోని శ్రీలంక కొండ పైన గల క్రాస్ రోడ్లకు వీధి లైట్ల స్తంభాలు (5) వేసి వీధి లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహానా నాహిద్,** 19వ **వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.4, తేది.20-01-2024** నందు **ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:**

76/501- 19వ డివిజన్ లో పార్కులు ఏమీ లేవు. అయితే పైడయ్య వీధి చివరిలో వెంకటేశ్వర స్వామి గుడి నుండి సబ్-స్టేషన్ వరకు కాల్వగట్టు ప్రాంతంలో విపరీతమైన పిచ్చి మొక్కలు పెరిగి పాములు, పురుగులు చేరి ఆ ప్రాంతం అరణ్యప్రాంతంగా తయారైనది. కావున ఆ ప్రాంతము నందు కొంత గ్రీనరీని అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.5, తేది.20-01-2024** నందు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఉంచడమైనది:

77/502- 3వ డివిజన్ కరెన్సీ నగర్ లోని ఒక పార్కు స్థలంలో 14వ సచివాలయము క్రింద అక్కడ వున్న కమ్యూనిటీ హాల్ తీసుకుని కార్యక్రమములు నిర్వహించుచున్నాము. సదరు ఏరియా లో కమ్యూనిటీ హాల్ లో 14వ సచివాలయం నిర్వహణకు పోగా ఇంకనూ చాలా స్థలము మిగిలి ఉన్నది. సదరు ఖాళీ స్థలమును పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.6, తేది.20-01-2024</u>** <u>నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది:</u>

78/503- 33వ డివిజన్ లోని ఆంధ్రరత్న పార్కు నందు సెంటర్ లైటు ఏర్పాటు చేయవలసినదిగా మరియు పార్కు నందు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:

అందరు వార్డు మెంబర్లకు,

కో-ఆప్టెడ్ మెంబర్లకు

మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,

గౌరవ మేయరు గారికి,

డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,

,, అందరు శాఖాధిపతులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.30-01-2024**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

79/504- 17వ డివిజన్ లో చాలామంది ముస్లిమ్ సోదరులు ఉన్నారు. వారికి ఉర్దూ స్కూల్ లేనందున డివిజన్ లోని వంగవీటి మోహనరంగా గారి వైద్యశాల బిల్డింగ్ లోని 1వ అంతస్థులో ఉర్దూ స్కూల్ పెట్టుకోవడానికి ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

80/505- 17వ డివిజన్ లోని తారకరామ నగర్ లో రిటైనింగ్ వాల్ కట్టినందువలన అవుట్ ఫాల్ డ్రైన్ వాటర్ బయటకు వెళ్ళడానికి వీలులేక ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నందువలన రిటైనింగ్ వాల్ ప్రక్కన అవుట్ ఫాల్ డ్రైన్ కట్టవలసినదిగా ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

81/506- 43వ డివిజన్ ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్ వర్క్ చేయుచూ మధ్యలో ఆపివేసినారు. మెయిన్ రోడ్డు కంకర రాళ్ళు వేసి రోలర్ తో వర్క్ చేసినారు. తదుపరి వర్క్ ఆపియున్నారు.

దానివలన గత మూడు నాలుగు నెలల నుండి వాహనములు వెళుతున్నప్పుడు దుమ్ము, ధూళి భారీ ఎత్తున ప్రజలపై పడుతున్నందున ప్రజల యొక్క ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయి. మీరు తక్షణమే సదరు రోడ్డుకు మిగిలిన పనిని పూర్తి చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

82/507- 52వ డివిజన్ లో మరియు విజయవాడ నగరంలో కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉన్నది. పాదచారులు, వాహనదారులు అందరూ రోడ్ల మీదకు వెళ్ళాలంటే భయపడుతున్నారు. కండలు బయటకు వచ్చేటట్లు అతి భయంకరంగా మీద పడి కరుస్తున్నాయి. ముఖ్యంగా స్టూడెంట్స్, ఉద్యోగస్తులు వారి వారి పనులు ముగించుకుని ఇళ్ళకు వెళ్ళే సమయములో వెంటపడి కరుస్తున్నాయి. చాలా కుక్కలు పిల్లలను పెడుతున్నాయి. ఈ విధంగా కుక్కలు పెరుగుట వలన నగర ప్రజలు రోజురోజుకూ తీవ్రమైన భయందోళనలకు గురి అగుచున్నారు.

కావున నివారణ మార్గంగా కుక్కలన్నింటికీ ఆపరేషన్లు చేయించి, వాటినన్నింటినీ దూరంగా ఒక ప్రదేశములో ఉంచుటకు సత్వరమే తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

83/508- 52వ డివిజన్ లో మరియు విజయవాడ నగరంలో దోమల బెడద చాలా ఎక్కువగా ఉన్నది. దోమకాటు వలన మలేరియా జ్వరాలు, డెంగ్యూ జ్వరాలు విపరీతంగా ప్రబలుతున్నవి. అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ దోమకాట్లు తగ్గుటలేదు. దీనివలన వచ్చే తీవ్ర ఇబ్బందులను నగర ప్రజలు ఎదుర్కొనలేకపోవుచున్నారు.

కావున నివారణ మార్గంగా సైడు కాలువలలో దోమల నివారణ మందులను రెగ్యులర్ గా చల్లించుటకు సత్వరమే తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

84/509- విజయవాడ నగరంలో "బస్ షెల్టర్స్" ముసుగులో ప్రైవేట్ యాడ్స్ పేరుతో నెలనెలా లక్షల రూపాయలు ప్రకటన సంస్థల వారు దోచుకుంటున్నారు. కార్పోరేషన్ కి ఎటువంటి రాయల్టీ చెల్లించకుండా మొత్తం ప్రకటన సంస్థల వారు కైంకర్యం చేస్తున్నారు. కార్పోరేషన్ కు నష్టం వాటిల్లుతున్నది. కావున ఈ ప్రకటన సంస్థలకు ఇచ్చిన కాంట్రాక్టును రద్దుపరిచే విధంగా తీర్మానం చేసే విధంగా ప్రతిపాదించుచున్నాను.

85/510- విజయవాడ నగరంలో 2021 నుంచి 2024 నేటి వరకు నిర్మించిన భవన నిర్మాణాలపై విధించిన పన్నుల విధింపులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు మా దృష్టికి వచ్చినవి. వివిధ రూపాలలో యజమానులను మభ్యపెట్టి భారీగా డబ్బులు దండుకున్న రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేలా ప్రత్యేకముగా మేయర్ అధ్యక్షతన ప్రతి ఫ్లోర్ లీడర్లతో కూడిన అడ్ హాక్ కమిటీ నియమించి నగరంలో నూతనంగా పన్ను విధించిన వాటిపై వాస్తవ పరిశీలన చేయుట ద్వారా నిజ నిర్ధారణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

86/511- విజయవాడ నగరపాలక సంస్థ పేద లబ్ధిదారులకు వివిధ సంక్షేమ సామాజిక పెన్షన్లు మంజూరు చేసి కొంతకాలం చెల్లించబడిన అనంతరం వివిధ పెన్షన్లు రద్దు పరచినది. ఈ విధంగా రద్దుపరచడం వలన వారు మానసిక క్షోభకు గురి అవుచున్నారు.

కావున పెన్షను లబ్ధిదారులను సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల పెన్షన్లు పునరుద్ధరించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ది.30-01-2024 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

87/512- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-I పరిధిలోని 34వ డివిజన్ పర్యటనలో భాగంగా గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు మరియు గౌరవ మేయరు గారు, 34వ డివిజన్ నందు ఎర్రకట్ట జంక్షన్ నుంచి లోటస్ ల్యాండ్ మార్క్ వరకు 5వ లైన్ కు CC రోడ్డు వేయుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులను ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.60,00,000/- (అరవై లక్షల రూపాయలు) వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount ( Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 34వ డివిజన్ నందు ఎర్రకట్ట జంక్షన్ నుంచి లోటస్ ల్యాండ్ మార్క్ వరకు 5వ లైన్ కు CC రోడ్డు వేయుటకు.<br>పొడవు = 355.00 m., వెడల్పు = 5.50 m. | 60.00 |
| | మొత్తము | 60.00 |

అంచనా విలువ రూ.60,00,000/- (అరవై లక్షల రూపాయలు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-121650/2023)

88/513- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-I పరిధిలో ఉన్న 37వ డివిజన్ నందు గల జెండాచెట్టు నుంచి హిందూ హై స్కూలు వరకు గల సుబ్బరామయ్య వీధి భారీ వాహనాల రాకపోకల వలన రోడ్డు బాగా దెబ్బ తిన్నది. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున జెండా చెట్టు సెంటర్ నుంచి హిందూ హైస్కూల్ వరకు గల సుబ్బరామయ్య వీధికి BT రోడ్డు వేయుటకు స్థానిక M.L.A గారు కోరియున్నారు.

కావున M.L.A గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.62.12 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 37వ డివిజన్ లో జెండాచెట్టు సెంటర్ నుంచి హిందూ హై స్కూల్ వరకు గల సుబ్బరామయ్య వీధికి BT రోడ్డు. పొడవు = 380.00 m., వెడల్పు = 12.00 m. | 62.12 |
| | మొత్తము | 62.12 |

సదరు ఖర్చును అనగా రూ.62.12 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.E6-121651/2023)

89/514- ప్రభుత్వము వారి ఉత్తర్వుల నెం.G.O.Ms.No.117 MA&UD (UBS), Dt.10-03-2019 యందు రాష్ట్రములోని అన్ని ULBలు వారు ఉపయోగించుకొనుచున్న ERP మాడ్యులు ద్వారా నిర్వహించబడు ప్రతి ఆర్థిక సేవ & ERPలో లావాదేవీ పై ప్రతి లావాదేవీకి రూ.5/- చొప్పున యూజర్ ఛార్జీలను స్థానిక సంస్థలు కమీషనర్ అండ్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారికి చెల్లించవలసినదిగా తెలియజేసియున్నారు.

కావున G.O.Ms.No.117 MA&UD (UBS), Dt.10-03-2019 గల ప్రభుత్వం వారి ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తం కౌన్సిల్ వారి ముందుంచడమైనది మరియు సదరు G.O ప్రకారము ERP మాడ్యులులో నిర్వహింపబడు లావాదేవీ ఒక్కొంటికీ రూ.5/- చొప్పున నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి కమీషనర్ అండ్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారికి చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరటమైనది.

(Rc.No.Voice-48550/2023)

90/515- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో 64 శానిటరీ డివిజన్ లు మరియు 6 మలేరియా డివిజన్ల నందు పారిశుద్ధ్య విధుల నిర్వహణ కొరకు 3274 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను 56 కిలోమీటర్ల మేర మరియు ఫ్లై-ఓవర్సును 24 X 7

వేళలు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్స్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకుగాను 180 మంది శానిటేషన్ వర్కర్లను మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని VMC హాస్పటల్స్, స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్ & అవుట్ డోర్ స్టేడియంల యందు వాచ్ మన్ లు 24 మంది వర్కర్లను మొత్తము ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ (APCOS) ద్వారా నియమితులైన 3478 మంది వర్కర్లు కౌన్సిల్ తీర్మానము నెం.MC/2023-24/3, తేది.27-04-2023 ప్రకారము విధులను నిర్వహించడం జరుగుచున్నది.

APCOS ద్వారా ప్రజారోగ్య విభాగము నందు నియమితులైన 3478 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు నెలవారీ వేతనములను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి తీర్మానముల ద్వారా అనుమతించబడిన కాలపరిమితి ది.31-03-2024 తో ముగియుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగము నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 3478 (3274 + 180 + 24) మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము ఒక వర్కర్ కు ఒక నెలకు రూ.15,000/- చొప్పున వేతనములను మరియు APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI – 3.25% + EPF – 13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 3478 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు పారిశుద్ధ్య విధులను నిర్వహించుటకు కొనసాగించుటకు గాను అందుకు అగు వ్యయము 2024-25 ఆర్ధిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.80 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ సదరు వేతనములను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ, కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F15-101773/2023 -- E.No.30681)

91/516- ది.03-11-2023 తేదీన గల శ్రీ బి.ఎ.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్, కోడ్ నెం.4906, HRMS No.2944457 వారి అర్జీని చదవడమైనది.

శ్రీ బి.ఎ.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ కోడ్ నెం.4906, HRMS No.2944457 వారి అర్జీలో వారు విజయవాడ నగరపాలక సంస్థలో గత 24 సంవత్సరములుగా శానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నాననియు, వారి కుమార్తెకు ఆశ్రమం మెడికల్ కళాశాల, ఏలూరు నందు Medical PG Seat వచ్చినదనియు వారి కుమార్తెకు ఈ మధ్యనే ఒక పాప జన్మించినందున వారి ఇరువురి సంరక్షణ బాధ్యత వారిపై ఉన్నదని తెలిపి వారిని ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ కి డిప్యుటేషన్ పై బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై ది.08-11-2023వ తేదీన కమీషనర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, వడ్డేశ్వరం వారికి శ్రీ బి.ఎ.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వారి అర్జీని జత పరుస్తూ లేఖ వ్రాయగా, కమీషనర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, వడ్డేశ్వరం వారు ది.05-11-2023న గల వారి లేఖ నందు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి తీర్మానమును జతచేసి పంపవలసినదిగా ఆదేశించినారు.

అందుపై, శ్రీ బి.ఎ.ప్రసాద్ కోడ్ నెం.4906, HRMS No.2944457 వారు ది.28-04-1993న విజయవాడ నగరపాలక సంస్థలో హెల్త్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరినారు. తదుపరి ది.18-07-2000న శానిటరీ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది ఇంకనూ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు వారు 30 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసినారు మరియు వారిపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు లేవు. వారి పుట్టిన తేది.17-05-1968 మరియు వారి పదవీ విరమణ చేయవలసిన తేది.31-05-2030 గా సర్వీస్ రిజిస్టర్ ద్వారా తెలియుచున్నది.

కావున శ్రీ బి.ఎ.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్, కోడ్ నెం.4906, HRMS No.2944457 వారిని, వారి కుటుంబ తప్పనిసరి అవసరముల దృష్ట్యా విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ కు డిప్యుటేషన్ పై బదిలీ చేయు విషయమై కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F2-119411/2023)

92/517- తేది.27-04-2023న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానం నెం.10 ప్రకారము 11 ప్రత్యేక కమిటీలను పునరుద్ధరించుటకు ఆమోదించడమైనది.

కావున గౌరవ మేయరు గారి ముదస్తు అనుమతితో తేదీలు: 11-01-2024 మరియు 12-01-2024న 11 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడమైనది. ఆ విధముగా ఏర్పాటు చేయబడిన 11 ప్రత్యేక కమిటీల చైర్మన్ లు, డిప్యూటీ చైర్మన్ లు మరియు సభ్యుల పేర్ల జాబితాను దీనితో జత చేయుచూ ఆ విధముగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయుటకు గాను కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు చేపట్టిన చర్యను ర్యాటిఫికేషన్ కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.M1-101810/2022)

93/518- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు APCOS అవుట్ సోర్సింగ్ వర్కర్లు 239 మందిని కౌన్సిల్ తీర్మానము నెం.MC/2023-2024/5, తేది.27-04-2023 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS ద్వారా 239 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యానవనశాఖలో పనులు (సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్స్ ను పూర్తి చేయుట అవసరమైన చోట్ల చెట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట. తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు) చేయుటకు గాను 239 అవుట్ సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్ సర్వీసెస్ (APCOS) నందు పొందుపరచి వారి నియమ నిబంధనలకు లోబడి ఉద్యావన శాఖ నందలి పనులను నిర్వహించడం జరుగుచున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ, ఉద్యానవన శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము ఒక వర్కరుకు ఒక నెలకు రూ.15,000/- చొప్పున వేతనములను మరియు APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు

వేతనముపై ESI – 3.25% + EPF – 13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు ఉద్యానవన శాఖ నందు విధులను నిర్వహించుటకు కొనసాగించుటకు గాను అందుకు అగు వ్యయము 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.5.10 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.H1-127725/2015)

94/519- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 32వ డివిజన్ లో బుడమేరు కట్ట రోడ్డు న్యూ రాజరాజేశ్వరీ పేట వారికి రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, గవర్నమెంట్ ఆసుపత్రి, ఏలూరు రోడ్డు మరియు బందర్ రోడ్డును కలిపే రహదారి అయినందున, నిరంతరం రద్దీగా ఉండే సదరు రోడ్డును వెడల్పు పెంచి కొత్త రోడ్డు వేయవలసినదిగా 32వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.31.10.2023న జరిగిన కౌన్సిల్ సమావేశంలో C.R.No.63/357 ద్వారా ప్రతిపాదన ఆమోదింపబడినది. సదరు బుడమేరు కట్ట రోడ్డుకు గల షోల్డర్ లు వెడల్పుగా ఉండుటవలన భవిష్యత్తులో రోడ్డు ఆక్రమణలకు గురికాకుండా కాపాడుటకు రోడ్డును వెడల్పు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం బుడమేరు కట్ట రోడ్డును వెడల్పు చేసి నూతన రోడ్డు వేయుట కొరకు రూ.72.56 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Widening of Budameru Katta Road from CK Reddy Road to Surya Colony in Ayodhyanagar, 32nd Division. | 72.56 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-123097/2023)

95/520- విజయవాడ నగరపాలక సంస్థ ముత్యాలంపాడు D.P స్టేషన్ నుండి - సింగ్ నగర్ STP నకు వెళ్ళు సివేజీ పంపింగ్ మెయిను పాతదై ఉండుట వలన అంబటి వారి వీధి డోర్ నెం.21-10/5-105 వారి ఇంటి ఫౌండేషన్ క్రింది భాగమున పైపు లైన్ రంధ్రములు పడి నీరు లీకు అగుచున్నది. సుమారు 63 ఇళ్ల క్రింద నుండి పైపు లైన్ వెళ్లినందున త్వరితగతిలో మరొక వైపు క్రొత్త పైపు లైన్ వేసి దారి మళ్లించవల్సి ఉన్నది. ది.12.01.2024 తేదిన సెంట్రల్ నియోజక వర్గ రివ్యూ మీటింగ్ నందు 31వ డివిజన్ కార్పొరేటర్ గారు సదరు విషయము గౌ॥ మేయరు గారు, గౌ॥ కమిషనరు గారి దృష్టికి తీసుకుని రాగా, సదరు పనికి అంచనా ఖర్చులు తయారు చేసి ప్రతిపాదన సమర్పించవలసినదిగా

ఆదేశించినారు. కావున సదరు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పంపింగ్ పైపు లైను వేయు నిమిత్తం ఈ దిగువ తెలిపిన పనికి అంచనా ఖర్చు వేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of damaged sewerage Pumping main pipeline from Muthyalampadu DP station to U.V Narasaraju road via Bhagath singh road in AE3-WS section. | 199.65 |

సదరు పనులను అత్యవసరముగా చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా అంచనా ఖర్చు రూ.199.65 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-101140/2024)

96/521- విజయవాడ నగరపాలక సంస్థ నందు 14వ ఆర్థిక సంఘం 2018-19 గ్రాంట్ పనులకు ఆమోదము తెలియజేస్తు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు సర్క్యులర్ నెం. Roc.No.5946/2016/B4-BG15, తేదీ: 12.12.2019 నందు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో దేవి నగర్ డి.పి. స్టేషన్ నుండి సింగ్ నగర్ ఎస్.టి.పి వరకు పాడైన సీవరైజ్ పంపింగ్ మెయిన్ లైన్ స్థానంలో క్రొత్త 600mm డయా పంపింగ్ మెయిన్ లైన్ వేయుటకు 2018-19 14వ ఆర్థిక సంఘం నిధుల క్రింద మంజూరు కాబడిన పనిని e-procurement ద్వారా టెండర్ పిలవబడి కాంట్రాక్టర్ M/s.Saraswathi Constructions వారికి 0.90% రూ.218.50 లక్షలు అగ్రిమెంట్ విలువ తో వర్క్ ఆర్డరు ఇవ్వబడినది. M/s.Saraswathi Constructions వారు 60% పని పూర్తి చేసియున్నారు. సదరు పనిలో కొంత భాగం రైల్వే శాఖ వారి అనుమతి రానందున పనులు నిలిచిపోయినవి. తదుపరి 14వ ఆర్థిక సంఘం నిధుల గడువు కూడా ముగిసినది.

కావున దేవీనగర్ 8వ లైన్ వద్ద 600 ఎం ఎం డయా MS పైప్ మరియు 1500 మిమీ డయా MS కేసింగ్ పైప్ ను జాకింగ్ సిస్టమ్ తో రైల్వే ట్రాక్ క్రాసింగ్ చేయవలసివున్నది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing 600mm dia MS pipe under Railway Track with 1500mm dia MS Casing pipe jacking system for Devi Nagar & GVR Nagar Sewer Pumping main line crossing to Vijayawada - Eluru Railway Line at 8th Line in Devi Nagar. | 144.00 |
| | Total | 144.00 |

పైన తెలుపబడిన పని అత్యవసరము కావున అంచనా ఖర్చు రూ:144.00 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడం అయినది.

(Rc.No.E11-101134/2024)

97/522- విజయవాడ నగరపాలక సంస్థ గిరిపురం DP స్టేషన్ నుండి – సీతారామపురం DP స్టేషన్ నకు వెళ్ళు సివేజీ పంపింగ్ మెయిను పాతదై ఉండుట వలన పలుచోట్ల పైపు లైన్ రంధ్రములు పడి నీరు లీకు అగుచునందున త్వరితగతిలో మరొక క్రొత్త పైపు లైన్ వేయవలసియున్నదని ది.12-01-2024

తేదిన సెంట్రల్ నియోజక వర్గ రివ్యూ మీటింగ్ నందు 24వ డివిజన్ కార్పొరేటర్ గారు సదరు విషయము గౌII మేయరు గారు, గౌII కమిషనరు గారి దృష్టికి తీసుకుని రాగా, సదరు పనికి అంచనా ఖర్చులు తయారు చేసి ప్రతిపాదన సమర్పించవలసినదిగా ఆదేశించినారు. కావున సదరు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పంపింగ్ పైపు లైను వేయు నిమిత్తం ఈ దిగువ తెలిపిన పనికి అంచనా ఖర్చు వేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of damaged sewerage Pumping main pipeline from Giripuram DP station to Vemula Syamaladevi road near Kovelamudivari street in AE3-WS section. | 199.96 |

సదరు పనులను అత్యవసరముగా చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా అంచనా ఖర్చు రూ.199.96 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-101138/2024)

98/523- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 36వ డివిజన్ హనుమాన్ పేట నందు గల మచ్చ నరసయ్య వీధి, నంబూరి గోపాలరావు వీధి, తిరుమలరావు వీధి మరియు కోటా నాగభూషణం వీధి గుంతలు పడి బాగా పాడై వాహనములు మరియు బస్సులు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నది. సదరు రోడ్డు కమర్షియల్ ప్రాంతము నందు ఉండుట వలన అధిక ట్రాఫిక్ తీవ్రత కలిగియున్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై 36వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బాలి గోవింద్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSRను అనుసరించి రూ.69.90 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT renewal surface with hot mix process to Matcha Narasaiah street, Namburi gopala rao street, Tirumula rao street and Kota nagabhushanam street in Hanumanpet area 36th division. | 69.90 |

పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్దతిన టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-101137/2024)

99/524- గౌరవ రాష్ట్ర ప్రభుత్వము వారు – AP మునిసిపల్ వర్కర్స్ & ఎంప్లాయీస్ ఫెడరేషన్ (CITU) మరియు మునిసిపల్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (AITUC & ఇతర యూనియన్లు) వారి డిమాండ్స్ పరిష్కారములో భాగముగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ వారి తీర్మానము అనుసరించి G.O.Ms.No.12 Municipal Administration & Urban Development (D) Department, Dated: 23-01-2024 ద్వారా అర్బన్ లోకల్ బాడీస్ (ULBs) నందు అవుట్ సోర్సింగ్ ద్వారా నియామకము

చేయబడిన ప్రతీ మునిసిపల్ వర్కర్ కు రూ.1,000/-లు ఒక్కసారి – చెల్లించుటకు మరియు సదరు చెల్లించవలసిన మొత్తమును ULBs వారి జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు ఆదేశములను జారీచేసినారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ నందు APCOS ద్వారా నియామకము చేయబడి పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ వర్కర్లకు రూ.1,000/-లు ఒక్కసారి చెల్లించుటకు గాను మరియు సదరు ఖర్చును జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ, గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది మరియు సదరు G.O. ను రికార్డు చేయగలందులకు అనుమతి కోరడమైనది.

(Rc.F15-101286/2024)

100/525- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ విభాగముల నందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కౌన్సిలు తీర్మానము నెం.45, తేది.30-10-2019 మరియు కౌన్సిలు తీర్మానము నెం.30, తేది.22-06-2020 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ యందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కంప్యూటర్ కు సంబంధించి M.S.Office వర్క్ మరియు కంప్యూటర్ కు సంబంధించి ఇతర విధులు నిర్వహించుచున్నారు.

జి.ఓ.యం.యస్.నెం.7 ఫైనాన్సు (HR.I-Plg.&Policy) డిపార్టుమెంటు, తేది:17-01-2022 ప్రకారము గవర్నమెంట్ వారు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.18,500/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు రూ.21,500/-లు ది:01-01-2022 నుండి వేతనములు చెల్లించుట జరుగుచున్నది.

ది:01-04-2023 నుండి ది:31-03-2024 వరకు 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు వేతనములు చెల్లించుచూ కౌన్సిలు తీర్మానము నెం.MC/2022-2023/543, తేది.31-01-2023 ప్రకారము ది.31-03-2024తో ముగియుచున్నది.

కావున, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మందిని ది:01-04-2024 నుండి ది:31-03-2025 వరకు గల కాలమును కొనసాగించుటకును, వేతనము ఒక్కొక్కరికి రూ.18,500/-లు చొప్పున చెల్లించుటకును, అందులకు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.1,13,22,000/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు 2 మందికి ది:01-04-2024 నుండి ది:31-03-2025 వరకు గల కాలమును కొనసాగించుటకును, వేతనము ఒక్కొక్కరికి రూ.21,500/-లు చొప్పున చెల్లించుటకును అందులకు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు అగు వ్యయము రూ.5,16,000/-లకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి6-112947/2021 E.No.26954)

101/526- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వుడ్ పేట కమ్యూనిటీ హాలును శ్రీమతి వి.నాగలక్ష్మి, ప్రెసిడెంటు, సాయి మహిళా డ్వాక్రా గ్రూపు వారికి ప్రొడక్షన్-కం-సేల్ సెంటర్ ఏర్పాటు చేయుటకు నెలసరి అద్దె రూ.10,176/-లు మరియు అమలులో గల సర్వీస్ టాక్స్ 14.5%తో కలిపి చెల్లించు

ప్రాతిపదికన ఒక సంవత్సర కాలము అనగా ది.08-12-2016 నుండి 07-12-2017 వరకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.8/380, తేది.25-02-2016 చదవడమైనది.

దరిమిలా, సదరు కమ్యూనిటీ హాలును ది.08-12-2016న స్వాధీనపరచడమైనది. ది.31-12-2017తో లీజు కాలము పూర్తి అయినందున, కమ్యూనిటీ హాలును ఖాళీ చేసి అప్పగించవలసినదిగా నోటీసు జారీ చేసినందున, అద్దె మరియు సర్వీస్ టాక్స్ / GST బకాయి లేకుండా చెల్లించినందున లీజును మరియొక మూడు సంవత్సరముల కాలము పొడిగించవలసినదిగా లీజుదారు కోరినారు.

కానీ, సదరు కమ్యూనిటీ హాలు లీజు కాలపరిమితి ముగిసినందున ఖాళీ చేయవలసినదిగా ఆదేశిస్తూ ది.08-11-2018న జారీ చేసిన నోటీసును పురస్కరించుకొని లీజుదారు గౌరవ హైకోర్టు నందు W.P.No.42415/2018 దాఖలు చేయగా, ది.23-11-2018న గల మధ్యంతర ఉత్తర్వుల నందు సదరు లీజుదారును లీజు ప్రాంగణము నుండి ఖాళీ చేయించకూడదని ఆదేశించినందున లీజుదారురాలిని కొనసాగించడమైనది. తదుపరి లీజు కాలమును మూడు సంవత్సరముల కాలము అనగా ది.08-12-2019 నుండి 07-12-2022 వరకు నెలసరి అద్దె రూ.13,568/-లు + GST 18%తో కలిపి చెల్లించు ప్రాతిపదికన లీజు పొడిగించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.45/123, ది.12-02-2020ను చదవడమైనది.

ది.15-09-2022నం గల అర్జీ నందు శ్రీమతి వి.నాగలక్ష్మి, లీజుదారు తన లీజు కాలము ది.07-12-2022 తో ముగియుచున్నందున, లీజు 33 1/3% అద్దె పెంపు ప్రాతిపదికపై మరియొక మూడు సంవత్సరముల కాలము లీజు పొడిగించవలసినదిగా కోరినారు. కానీ లీజు కాల పరిమితి ముగిసినందున, సదరు కమ్యూనిటీ హాలును ఖాళీ చేసి అప్పగించవలసినదిగా ది.09-12-2022న నోటీసు జారీ చేసినందున, గౌరవ హైకోర్టు నందు W.P.No.40221/2022ను దాఖలు చేయగా, గౌరవ హైకోర్టు వారు ది.15-12-2022న గల ఉత్తర్వుల నందు

1. పిటిషనర్ యొక్క అభ్యర్ధనను APMC యాక్టు లోని సెక్షన్ 148లోని సబ్-సెక్షన్ (3) ప్రకారము కార్పొరేషన్ వారి మరియు ప్రభుత్వము వారి అనుమతి కొరకు తగు చర్యలను 6 వారముల లోపుగా గైకొనవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ వారిని,
2. ఆ తదుపరి ప్రభుత్వము వారు సబ్-సెక్షన్ (3) ప్రకారము లీజు పొడిగించుట లేదా పొడిగించకపోవుట అను విషయములపై విజయవాడ నగరపాలక సంస్థ నుండి ప్రతిపాదనలు అందిన 4 వారముల కాలములో చట్ట ప్రకారము చర్యలు తీసుకొనవలసినదిగాను
3. అంతిమ నిర్ణయము గైకొను వరకు లీజుదారును ఖాళీ చేయించరాదనియూ మరియు లీజుదారు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు కమ్యూనిటీ హాలు లీజు కాలము ముగిసియున్నందున, సదరు ప్రాంతములో SC / ST / మైనారిటీ ప్రజలు ఎక్కువగా నివసించుచున్నందున, తదుపరి లీజు పొడిగించకుండా ఆ ప్రాంత ప్రజలు చిన్నపాటి ఫంక్షన్లు జరుపుకొనుటకు వీలు కల్పించవలసినదిగా స్థానిక కార్పోరేటర్ మరియు స్థానిక ప్రజలు దరఖాస్తు ద్వారా కోరియున్నారు.

అందుపై శ్రీమతి వి.నాగలక్ష్మి, లీజుదారు, వుడ్ పేట కమ్యూనిటీ హాలు లీజును మరియొక మూడు సంవత్సరముల కాలము పొడిగించ కోరినందున, ప్రస్తుతము వుడ్ పేట ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు ప్రస్తుతము లీజుదారు చెల్లించుచున్న నెలసరి అద్దెపై 33 1/3%

పెంపుదలలలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును అద్దెగా నిర్ణయించి లీజు మూడు సంవత్సరముల కాలము పాటు అనగా ది.08-12-2022 నుండి 07-12-2025 వరకు పొడిగించుటకుగాను (లేదా) స్థానిక కార్పొరేటర్ మరియు స్థానిక ప్రజల అభ్యర్ధన మేరకు సదరు కమ్యూనిటీ హాలును వారు చిన్నపాటి ఫంక్షన్స్ జరుపుకొనుటకు వీలు కల్పించు విషయములపై నిర్ణయము తీసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/193, ది.06-02-2023 ద్వారా సదరు వుడ్ పేట కమ్యూనిటీ హాలును స్థానిక ప్రజల అభ్యర్ధన మేరకు చిన్నపాటి ఫంక్షన్స్ జరుపుకొనుటకు తీర్మానించడమైనది.

గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి, APMC Act లోని Section 148 లోని Sub-Section 3 ప్రకారము వుడ్ పేట కమ్యూనిటీ హాలు లీజు పొడిగించుట లేదా పొడిగించకపోవుట అనే విషయములపై స్థాయీ సంఘము వారి తీర్మానమును జతచేసి ప్రతిపాదనలను ప్రభుత్వము వారికి పంపగా, ప్రభుత్వము వారు గౌరవ హైకోర్టు వారు W.P.No.40221/2022 నందు ఇచ్చిన ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకొని పిటిషనర్ శ్రీమతి వి.నాగలక్ష్మి గారి దరఖాస్తును కౌన్సిల్ వారి ముందుంచి, మునిసిపల్ కార్పొరేషన్ చట్టం, 1955, సెక్షన్ 148లోని సబ్-సెక్షన్ (3) ప్రకారము కౌన్సిల్ ద్వారా మునుపటి అనుమతి పొందిన ప్రతిపాదనను ప్రభుత్వము వారికి తిరిగి పంపవలసినదిగా కోరియున్నారు.

అందుపై, శ్రీమతి వి.నాగలక్ష్మి వుడ్ పేట కమ్యూనిటీ హాలు లీజును ది.08-12-2022 నుండి 07-12-2025 వరకు రెన్యువల్ చేయుటయా

(లేదా)

స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము వుడ్ పేట కమ్యూనిటీ హాలును స్థానిక ప్రజలు చిన్నపాటి ఫంక్షన్లు నిర్వహించుకొనుటకు కేటాయించుటయా

అను విషయములపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(N4-145138/2015)

102/527- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం కాంపౌండ్ నందు కీర్తిశేషులు డా.అక్కినేని నాగేశ్వరరావు మరియు కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు గార్ల విగ్రహములు ఏర్పాటు చేయవలసినదిగా శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), 52వ డివిజన్ కార్పొరేటర్ మరియు శ్రీ అడపా శేషగిరి, 20వ డివిజన్ కార్పొరేటర్ ప్రతిపాదించగా, కౌన్సిల్ వారు ఎస్టేట్ సెక్షన్ వారి రిమార్కులతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా చేసిన తీర్మానములను చదవడమైనది.

తదుపరి శ్రీ ఐలాపురం వెంకయ్య , మాజీ యం.యల్.సి., ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వారు కవయిత్రి మొల్ల వారి విగ్రహము తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరిన అభ్యర్ధన లేఖపై చర్యలు తీసుకొను నిమిత్తము గౌరవ మేయరు గారు ఎస్టేట్ సెక్షన్ కు పంపియున్నారు.

మరియు శ్రీమతి.కె.గీతాంజలి దేవి, చైర్మన్ ఎ.పి.భట్రాజ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు కీర్తిశేషులు రామరాజ భూషణుడు వారి విగ్రహము తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరిన అభ్యర్ధన లేఖపై చర్యలు తీసుకొను నిమిత్తము గౌరవ మేయరు గారు ఎస్టేట్ సెక్షన్ కు పంపియున్నారు.

అందుపై ప్రస్తుతము తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము నందు పైన తెలిపిన నాలుగు విగ్రహములు ఏర్పాటు చేయుటకు దక్షిణము వైపు ఖాళీ స్థలము ఉన్నందున, కీర్తిశేషులు డా.అక్కినేని నాగేశ్వరరావు, కీర్తిశేషులు ఆచంట వెంకటరత్నం నాయుడు, కవయిత్రి మొల్ల మరియు కీర్తిశేషులు రామరాజ భూషణుడు వారల విగ్రహములను ఏర్పాటు చేయుటకు అవకాశము ఉన్నది.

కావున, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము నందు సదరు నాలుగు విగ్రహముల ఏర్పాటు చేయుటకు అనుమతి పొందుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.N2-101202/2024)

103/528- టి. కనికరమ్మ, ఆఫీసు సబార్డినేటు తన అర్జీలో తాను బ్యాక్ లాగ్ కోటా నందు జాయింట్ కలెక్టర్, కృష్ణాజిల్లా వారి ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ నందు అటెండరుగా నియమించబడినాననియు తాను 100% అంధత్వముతో బాధపడుచూ మచిలీపట్నంలోని తన తల్లిదండ్రుల సంరక్షణలో ఉంటూ వుండగా ఉద్యోగము విజయవాడ నందు వచ్చినదనియు ఇటీవల తన తల్లిదండ్రులు మరణించినందున తాను అవివాహిత కావున తన చెల్లి కుటుంబము విజయవాడలో తనకు తోడుగా ఉన్నారని, తన చెల్లెలి భర్త మచిలీపట్టణం నందు ఉద్యోగము చేయుచున్న కారణముగా ప్రతిదినము తన గురించి విజయవాడ నుండి మచిలీపట్నం వరకు ప్రయాణము చేయుచూ తనను చూచుకొంటున్నారనియూ, కావున తనను మచిలీపట్టణం నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

టి. కనికరమ్మ, ఆఫీసు సబార్డినేటు విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయము నుండి మచిలీపట్టణం నగర పాలక సంస్థ కార్యాలయమునకు బదిలీ కోరినందున, సదరు బదిలీ ప్రభుత్వము వారి పరిధిలో ఉన్నందున బదిలీపై తదుపరి చర్యలు తీసుకొను విషయమై ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి అనుమతిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C7-121673/2021 ENo.8518)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి తేది: 30-01-2024న జరుగు కౌన్సిల్ సాధారణ సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

104/529- శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, గౌరవ ఎం.ఎల్.ఎ. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము వారి లేఖ నెంబరు: Lr.No.14/MLA(VJA-West)2024, Dt.11-01-2024 నందు ఈ విధముగా తెలియజేసియున్నారు. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము నందు గద్దె సంపత్ కుమార్ గారు రిలయన్స్ సూపర్ బజార్ రోడ్, చర్చి సెంటర్, 43వ డివిజన్ నందు చాలా సంవత్సరముల నుండి నివసిస్తున్నారని ఈ డివిజన్ లో గద్దె సంపత్ కుమార్ ప్రముఖ నాయకుడు మరియు రిలయన్స్ సూపర్ బజార్, బైపాస్ రోడ్డు పక్కన ఉన్న ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా మరియు ఆ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని, ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా రిలయన్స్ సూపర్ బజార్, బైపాస్ రోడ్డు, చర్చి సెంటర్ పక్కన ఉన్న రోడ్డుకు “గద్దె వారి వీధి” అని నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలించగా 43వ డివిజన్ లో ప్రస్తుతం సదరు ప్రతిపాదిత ప్రాంతము రిలయన్స్ సూపర్ బజార్, బైపాస్ రోడ్డు పక్కన ఉన్న రోడ్డునకు ఎటువంటి పేరు లేదని సదరు ప్రాంత నివాసితులను విచారించగా తెలియజేసినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము నందలి సెక్షన్ 418 ప్రకారము సదరు ప్రాంతమునకు “గద్దె వారి వీధి” అను పేరును నామకరణము చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-100663/2024)

105/530- శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, గౌరవ ఎం.ఎల్.ఎ. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము వారి లేఖ నెంబరు: Lr.No.9/MLA(VJA-West)2024, Dt.05-01-2024 నందు ఈ విధముగా తెలియజేసియున్నారు. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము నందు బెవర నాగేశ్వరరావు గారు VMC కళ్యాణమండపం సమీపమున, HB కాలనీ, 43వ డివిజన్ నందు చాల సంవత్సరముల నుండి నివసిస్తున్నారని ఈ డివిజన్ లో బెవర నాగేశ్వరరావు గారు ప్రముఖ నాయకుడు మరియు ఆ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కావున ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆ ప్రాంత ప్రజలు VMC కళ్యాణమండపం, HB కాలనీ, 43వ డివిజన్ నందు ఉన్న రోడ్డుకు "బెవర నాగేశ్వరరావు వీధి" గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలించగా 43వ డివిజన్ లో ప్రస్తుతం సదరు ప్రతిపాదిత ప్రాంతము VMC కళ్యాణమండపం, HB కాలనీ, రోడ్డునకు ఎటువంటి పేరు లేదని సదరు ప్రాంత నివాసితులను విచారించగా తెలియజేసినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము నందలి సెక్షన్ 418 ప్రకారము సదరు ప్రాంతమునకు "బెవర నాగేశ్వరరావు వీధి"

అను పేరును నామకరణము చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-100672/2024)

106/531- శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, గౌరవ ఎం.ఎల్.ఏ. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము వారి లేఖ నెంబరు: Lr.No.4/MLA(VJA-West)2024, Dt.04-01-2024 నందు ఈ విధముగా తెలియజేసియున్నారు. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము నందు (లేటు) శ్రీ పోకల సీతారామయ్య గారు ఊర్మిళానగర్, 1వ లైన్, 43వ డివిజన్ నందు చాలా సంవత్సరముల నుండి నివసించియున్నారని ఈ డివిజన్ లో (లేటు) శ్రీ పోకల సీతారామయ్య గారు ప్రముఖ నాయకుడు మరియు ఆ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కావున ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆ ప్రాంత ప్రజలు ఊర్మిళానగర్, 1వ లైన్, 43వ డివిజన్ నందు ఉన్న లైనుకు "పోకల సీతారామయ్య వీధి" గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలించగా 43వ డివిజన్ లో ప్రస్తుతం సదరు ప్రతిపాదిత ప్రాంతము ఊర్మిళానగర్, 1వ లైన్ నందు ఉన్న రోడ్డునకు ఎటువంటి పేరు లేదని సదరు ప్రాంత నివాసితులను విచారించగా తెలియజేసినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము నందలి సెక్షన్ 418 ప్రకారము సదరు ప్రాంతమునకు "పోకల సీతారామయ్య వీధి" అను పేరును నామకరణము చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-100673/2024)

107/532- శ్రీ మల్లాది విష్ణు, గౌరవ ఎం.ఎల్.ఏ. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గము & వైస్ చైర్మన్, స్టేట్ ప్లానింగ్ బోర్డు వారి లేఖ నెంబరు Lr.No.195/2023/V.C State Planning Board AP, Dt.03-01-2024 లేఖ నందు ఈ విధముగా తెలియజేసియున్నారు. శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, గౌరవ 62వ డివిజన్ మెంబరు గారు మరియు సగర్ రాజపుత్ (క్షత్రియవర్ణ సగర (ఉప్పర) సేవాసమితి ఆంధ్రప్రదేశ్ సభ్యులు సమర్పించిన ప్రాతినిధ్యాల ననుసరించి సగర్ రాజపుత్ క్షత్రియవర్గ ఉప్పర సేవాసమితి ఆంధ్రప్రదేశ్ వారు ప్రస్తుతం పాకిస్తాన్ కాలనీగా పిలువబడుచున్న ప్రాంతమునకు "భగీరధ కాలనీ" గా నామకరణము చేయుటకు కోరగా 62వ డివిజన్ గౌరవ సభ్యులు శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి గారు సదరు పాకిస్తాన్ కాలనీ కి "భగీరధ కాలనీ " గా పేరు మార్చుటకు సిఫార్సు చేసియున్నందున సదరు అంశమును గౌరవ కౌన్సిల్ వారికి ఎజెండా అంశముగా ప్రతిపాదించవలసినదిగా కోరియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలించగా 62వ డివిజన్ లో ప్రస్తుతం మూడు వీధులుగా గల సదరు ప్రాంతమును పాకిస్తాన్ కాలనీ గా పిలువబడుచున్నదని సదరు ప్రాంత నివాసితులను విచారించగా సదరు ఏరియాకు ఇప్పటివరకు ఎటువంటి పేరు లేదని తెలియజేసినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము నందలి సెక్షన్ 418 ప్రకారము సదరు ప్రాంతమునకు "భగీరధ కాలనీ " అను పేరును నామకరణము చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి4-100354/2024)

108/533- శ్రీ మల్లాది విష్ణు, గౌరవ ఎం.ఎల్.ఎ. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గము & వైస్ ఛైర్మన్, స్టేట్ ప్లానింగ్ బోర్డు గారు Lr.No.196/2023/V.C State Planning Board AP, Dt.04-01-2024 లేఖ నందు ఈ విధముగా తెలియజేసియున్నారు. శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, గౌరవ 63వ డివిజన్ మెంబరు గారు మరియు రాధానగర్ కట్ట మరియు రాజీవ్ నగర్ కట్ట నివాసితులు సమర్పించిన ప్రాతినిధ్యాల ననుసరించి శ్రీ వడ్డేపల్లి కన్నప్పనాయుడు గారి సేవలకు జ్ఞాపకార్ధంగా 63వ డివిజన్ నందు ప్రస్తుతం రాధానగర్ కట్ట మరియు రాజీవ్ నగర్ కట్ట గా పిలవబడుచున్న ప్రాంతమునకు (వడ్డేపల్లి కన్నప్పనాయుడు కాలనీ) గా నామకరణము చేయుటకు కోరగా 63వ డివిజన్ గౌరవ సభ్యులు శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ గారు సిఫార్సు చేసియున్నందున సదరు అంశమును గౌరవ కౌన్సిల్ వారికి ఎజెండా అంశముగా ప్రతిపాదించవలసినదిగా కోరియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలించగా 63వ డివిజన్ లో ప్రస్తుతం సదరు ప్రతిపాదిత ప్రాంతమును రాధానగర్ కట్ట మరియు రాజీవ్ నగర్ కట్ట గా పిలవబడుచున్నది. సదరు ప్రాంత నివాసితులను విచారించగా సదరు ఏరియాకు ఇప్పటివరకు ఎటువంటి పేరు లేదని తెలియజేసినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము నందలి సెక్షన్ 418 ప్రకారము సదరు ప్రాంతమునకు “వడ్డేపల్లి కన్నప్పనాయుడు కాలనీ" అను పేరును నామకరణము చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-100356/2024)

109/534- శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, గౌరవ ఎం.ఎల్.ఎ. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము వారి లేఖ నెంబరు: Lr.No.10/MLA(VJA-West)2024, Dt.05-01-2024 నందు ఈ విధముగా తెలియజేసియున్నారు. విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము 43వ డివిజన్ కేరళ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ రోడ్డు దగ్గర గల ఏరియా నందు మాదాల వెంకటేశ్వర్లు గారు చాలా సంవత్సరముల నుండి నివసించుచున్నారని, ఈ డివిజన్ లో మాదాల వెంకటేశ్వర్లు గారు ప్రముఖ నాయకుడు, ప్రజలకు సుపరిచితుడు మరియు ఆ ప్రాంతంలో అనేక సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆ ప్రాంత అభివృద్ధికి కృషిచేసి యున్నారని కావున సదరు వారి కృషికి గుర్తింపుగా ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు 43వ డివిజన్ కేరళ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ రోడ్డునకు “మాదాల వెంకటేశ్వర్లు వీధి” గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలించగా 43వ డివిజన్ లో ప్రస్తుతం సదరు ప్రతిపాదిత ప్రాంతమునకు ఎటువంటి పేరు లేదని తెలియజేసినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము నందలి సెక్షన్ 418 ప్రకారము సదరు ప్రాంతమునకు “మాదాల వెంకటేశ్వర్లు వీధి” అను పేరును నామకరణము చేయుటకుగాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-100685/2024)

110/535- శ్రీ మల్లాది విష్ణు గారు విజయవాడ సెంట్రల్ అసెంబ్లి నియోజక వర్గ శాసన సభ్యులు మరియు వైస్ ఛైర్మన్, స్టేట్ ప్లానింగ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ నెంబరు: Lr.No.201/2023, V.C.State Planning Board, A.P, dt.08-01-2024 ద్వారా ప్రెసిడెంట్, శ్రీ దుర్గా భవాని రైతు సంక్షేమ సంఘం,

